




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 26 మే 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక : 12 | పేజీలు : 8


## వారి రేషన్ కార్డు రద్దు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

- రేషన్ కార్డుల అనర్హులను గుర్తిస్తోంది
- అర్హత లేకపోయినా తప్పుడు వివరాలతో పొందినవారిని గుర్తించి కార్డు రద్దు
- వీరిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులే ఎక్కువమంది
- అలాగే రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న వారివి కూడా రద్దు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అనర్హులైనవారిని గుర్తించి రేషన్ కార్డు రద్దు చేస్తోంది. గత కొంతకాలంగా రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో భాగంగా కొంతమంది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు, అధిక జీతం పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డులను పొందినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో వారి కార్డులను పౌరసరఫరాలశాఖ రద్దు చేస్తోంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారిస్తున్నారు. అనంతరం అనర్హులుగా తేలితే రద్దు చేస్తున్నారు. పరిమితికి మంచి భూమి ఉండటం, రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం - మిగతా3లో



## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

- నీట్ పరీక్షపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ..!
- అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా..

## ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు

- నిర్మాణ సామగ్రిపై లబ్ధిదారులకు అధిక భారం
- ఇందిరమ్మ ఇళ్లకు ఆటంకం
- ఇందిరమ్మ లబ్ధిదారులపై నిర్మాణ సామగ్రి భారం
- తక్కువ ధరకే సరఫరా చేస్తామన్న మాట క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు



హైదరాబాద్

పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం అమలులో మొదటి నుంచి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిర్మాణ సామగ్రి ధరలు పెరుగుదల ఇందిరమ్మ ఇళ్ల పురోగతికి ఆటంకం కలిగిస్తోంది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, ఇతర సామగ్రి ధరల పెరుగుదల లబ్ధిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. గత కొద్ది రోజులుగా ఇంధన ధరలు పెరగడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ఇంటికి సంబంధించి ఇసుక, సిమెంట్‌ను తక్కువ ధరకే సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. - మిగతా3లో



## యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర

- 'ఎర్రకోట' పేలుడు కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు
- లఖ్‌నవూలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల స్కెచ్
- రెక్కీ నిర్వహించిన ముష్కర డాక్టర్ల ముఠా
- ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

- ద్రవ్యోల్బణ మనిషి మోదీ: రాహుల్ ఫైర్
- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్‌లో పోస్ట్‌లు చేసిన కాంగ్రెస్ నాయకులు



## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ
- 2024 మార్గదర్శకాల అమలుపై అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం
- మళ్లీ పరీక్ష నిర్వహణపై పిటిషనర్ల డిమాండ్





## పద్మ పురస్కారాల ప్రదానం

- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని
- క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్



## నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం
- రాష్ట్రంలో మాన్‌సూన్ సీజన్‌పై ఎల్‌నినో ఎఫెక్ట్
- జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో కనిపించనున్న ప్రభావం
- తెలంగాణలో లోటు వర్షపాతం నమోదయ్యే సూచన
- తొలుత కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా

హైదరాబాద్

రాష్ట్రానికి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. రుతుపవనాలు తొలుత ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే నాలుగైదు రోజులు ఆలస్యంగా తీరాన్ని తాకే అవకాశం ఉందని తాజాగా తెలిపింది. తెలంగాణలోకి జూన్ 5 నుంచి 10 తేదీల్లో నైరుతి ప్రవేశించే అవకాశం - మిగతా3లో

# మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



- మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమం
- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపు
- మహిళలను బస్సులకు యజమానులు చేశాం
- అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం

హైదరాబాద్

తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి - మిగతా3లో



## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

- సహకార బ్యాంకులో వ్యవసాయ రుణాలు రద్దు
- ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం
- ది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే..

# యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర



దిల్లీలోని ఎర్రకోట బాంబు పేలుడు కేసుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) చేసిన దర్యాప్తులో భయంకరమైన ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీతో పాటు, జనాలు ఎక్కువగా తిరిగే పలు ప్రముఖ ప్రాంతాల్లో వరుస ఉగ్రదాడులు జరపడానికి నిందితులు ప్లాన్ చేసినట్లు అధికారిక వర్గాలు సోమవారం తెలిపాయి. "ఈ ఉగ్రకుట్రలో భాగంగానే ఎర్రకోట పేలుడు నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ సయీద్‌లు హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి లఖ్‌నవూకు వెళ్లారు. ముందే వేసుకున్న ప్లాన్ ప్రకారం 2025 ఆగస్టు 25 నుంచి 30 మధ్య వీరు లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని కీలక భవనాలపై దాడులకు ప్లాన్ చేశారు. అందులో భాగంగా యూపీ అసెంబ్లీ, బాపు భవన్ (సివిల్ సెక్రటేరియట్)తో పాటు జనాలు భారీగా వచ్చే ఇమాంబరా, లాల్‌బాగ్, అమీనాబాద్ ప్రాంతాలపై ముజమ్మిల్ రెక్కీ నిర్వహించాడు. ఈ ప్రాంతాలు తమ ఉగ్రదాడులకు సరిగ్గా సరిపోతాయని నిందితులు భావించారు. ఈ భవన సముదాయాల సమీపంలో పేలుడు పదార్థాలతో నింపిన కారును పేల్చాలని వారు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు" అని ఓ ఎన్‌ఐఏ అధికారి తెలిపారు.

**మదర్ ఆఫ్ సైతాన్**

ఎన్‌ఐఏ దర్యాప్తులో మరో కీలక విషయం కూడా బయటపడింది. లఖ్‌నవూలో 'ట్రైఅసిటోన్ ట్రైపెరాక్సైడ్' (టీఏటీపీ) తయారీకి అవసరమైన రెండు రసాయనాలు (ప్రికర్సర్ కెమికల్స్) దొరికే షాపుల కోసం ముజమ్మిల్ తన ఫోన్‌లో వెతికాడు. 'మదర్ ఆఫ్ సైతాన్' అని పిలిచేఈ టీఏటీపీ రసాయనం అత్యంత ప్రమాదకరమైనది. 2025 నవంబర్ 10వ తేదీన దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో కూడా ఇదే రసాయనాన్ని ఉపయోగించారు. ముజమ్మిల్ ఆదేశాల మేరకు షాహీన్ ఆ రసాయన దుకాణాల పేర్లను తన సొంత చేతిరాతతో ఒక కాగితంపై రాసుకుంది. ఆ తర్వాత దీనిని ఆమె తన ఫోన్‌లో ఫొటో తీసుకుంది. ఆ లిస్టును ఎన్?ఐఏ అధికారులు ఆమె ఫోన్ నుంచే స్వాధీనం చేసుకున్నారు.

**బంధువుల ఇంట్లో ఉగ్రవాదుల బస**

లఖ్‌నవూకు రెక్కీ కోసం వచ్చిన ఆ ఇద్దరు ఉగ్రవాదులు లాల్‌బాగ్‌లోని ఖండారీ బజారులో ఉన్న షాహీన్ బంధువల ఇంట్లో బస చేశారు. ఆ తర్వాత లఖ్?నవూకు చెందిన, ఆ నగరంపై పూర్తి అవగాహన ఉన్న ఒక వ్యక్తి(సాక్షి)ని ముజమ్మిల్ సంప్రదించాడు. తాను చెప్పిన రసాయన దుకాణాలకు స్వయంగా వెళ్లి, సదరు కెమికల్స్ భారీ పరిమాణంలో ఉన్నాయో, లేవో కనుక్కోవాలని కోరాడు. ముజమ్మిల్ బయటి వ్యక్తి కావడం వల్ల నేరుగా వెళ్తే అనుమానం వస్తుందని గ్రహించి, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు స్థానికుడైన ఆ వ్యక్తిని ఈ పని కోసం వాడుకున్నట్లు ఎన్‌ఐఏ వర్గాలు తెలిపాయి.

**బాంబులు తయారీ కోసం ప్లాన్**

అధికారిక వర్గాల ప్రకారం, ఎర్రకోట పేలుడు కోసం ఈ ఉగ్రవాదులు హరియాణా రాష్ట్రంలో, ఫరీదాబాద్?లోని ఖోరి జమాల్?పూర్?లో ఒక అద్దె ఇంట్లో రహస్యంగా ఉంటూ బాంబులు తయారు చేశారు. అదే విధంగా బాంబులు తయారు చేసేందుకు లఖ్?నవూ నగర శివార్లలో కూడా ఒక నిర్జన ప్రదేశాన్ని వారు వెతికారు. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పేలుడు పదార్థాలు తయారు చేయాలని ప్లాన్ చేశారు. ఎన్?ఐఏ పలువురు ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పిన వివరాలను సేకరించింది. తమకు దొరికిన ఆధారాలతో సాంకేతిక విశ్లేషణ (టెక్నికల్ అనాలసిస్?) చేసింది. ఉగ్రవాదులకు నిధులు అందే మార్గాలను ట్రేస్ చేసింది. వీటన్నింటినీ లింక్? చేస్తూ ఎన్?ఐఏ జరిపిన సమగ్ర దర్యాప్తులో, టెర్రరిస్టులు లఖ్?నవూలో చేపట్టాలనుకున్న ఉగ్ర దాడుల గురించి తెలిసింది.

**ఉగ్రకుట్ర భగ్నం చేశారిలా!**

2025 నవంబర్? 10న దేశరాజధాని దిల్లీలో ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగింది. ఈ ఉగ్రదాడి గురించి మే 14న ఎన్?ఐఏ 7,500 పేజీల ఛార్జ్?షీట్?ను కోర్టులో దాఖలు చేసింది. అందులో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నాయి. 'అల్-?ఖైదా ఇన్? ది ఇండియన్ సబ్?కాంటినెంట్?' (ఏక్యూఐఎస్?) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న 'అన్సార్? గజ్వాతుల్ హింద్?' ఉగ్రముఠా ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్?నవూను తమ రహస్య స్థావరంగా మార్చుకోవాలని చూసిందని ఎన్?ఐఏ పేర్కొంది. ఎర్రకోట పేలుడుకు వాడిన బాంబును మళ్లీ అదే సాంకేతికతతో తయారు చేసి లఖ్?నవూలో వరుస పేలుళ్లు జరపడమే వీరి లక్ష్యమని తెలిపింది. అయితే ఎన్?ఐఏ ఈ ఉగ్రకుట్రను ముందుగానే పసిగట్టడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఉగ్రముఠాలో వైద్యులు ఉండడంతో దీనిని 'డాక్టర్స్ ముఠా' లేదా 'వైట్?కాలర్ టెర్రరిస్టులు' అని పిలుస్తున్నారు. వీరు ముందుగా వైద్య వృత్తిలో ఉండి, ఆ తర్వాత ఏక్యూఐఎస్?, అన్సార్? గజ్వాతుల్ హింద్? తీవ్రవాద సంస్థల భావజాలానికి ఆకర్షితులయ్యారు. అయితే వీరి ఉగ్రకుట్రను ఎన్?ఐఏ భగ్నం చేసింది.

# పద్మ పురస్కారాల ప్రదానం

రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి ఝా రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ధర్మేంద్ర పేరు ప్రకటించగానే ఆయన కూతురు అహానా డియోల్ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఈ గౌరవం తమ కుటుంబానికే కాకుండా యావత్ దేశానికి ఆనంద క్షణం అని హేమా మాలిని ఏఎన్‌ఐతో అన్నారు. "ఇది మమ్మల్ని చాలా సంతోషపరుస్తుంది, యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇది ముందే వచ్చి ఉంటే, ధర్మేంద్రజీ చాలా సంతోషించేవారు. ఆయన్ని చూసి అభిమానులు మరింత సంతోషించేవారు." అని ఆమె అన్నారు.

**హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ పురస్కారం**

కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ, కళల విభాగంలో ఆర్. గణేశ్, వాణిజ్యం-పరిశ్రమలు విభాగంలో ఉదయ్ కోటక్‌లు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మరణాంతరం వీకే మల్హోత్రాకు పద్మ భూషణ్ ప్రకటించగా, ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు. క్రీడల విభాగంలో భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

మెడిసెన్ విభాగంలో తెలంగాణకు చెందిన వైద్యులు గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి పద్మ అవార్డులు అందుకున్నారు. కళల విభాగంలో దీపికా రెడ్డి పద్మ అవార్డు అందుకోగా సాహిత్యం- విద్య విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంపటి కుటుంబ శాస్త్రి పద్మ పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు పద్మ అవార్డు ప్రకటించగా ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు.





గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కార గ్రహీతల అధికారిక జాబితాను ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. 2026 సంవత్సరానికిగానూ మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలుపగా, మిగతా అవార్డులను రెండో విడత జరిగే కార్యక్రమంలో అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. కళలు, సాహిత్యం, సామాజిక సేవ, వైద్యం, విద్య, ప్రజా సేవ వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు సమాజానికి అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, దీర్ఘకాలిక కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు.

**పద్మవిభూషణ్?**


ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

**పద్మభూషణ్?**

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)- అమెరికా
మమ్ముట్టి (కళలు)- కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)- మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)- తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)- కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- దిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)- కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)- అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్

## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

తమిళనాడు రైతులకు సీఎం విజయ్ శుభవార్త చెప్పారు. సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు గరిష్టంగా రూ.50,000 వరకు రుణమాఫీ లభిస్తుంది. ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే. విజయ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద, సన్నకారు రైతులకు అప్పుల నుంచి భారీ ఊరట లభించనుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల తమిళనాడులోని 14.22 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. ఈ రుణ మాఫీ వల్ల ప్రభుత్వానికి రూ.2,044 కోట్ల భారం పడుతుంది. ఇటీవలి కాలంలో సీఎంగా విజయ్ తీసుకున్న కీలక నిర్ణయం ఇది. మరోవైపు కావేరి నదిపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టనున్న మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ నిర్మాణంపై కూడా అధికారులతో సీఎం విజయ్ చర్చించారు. కర్ణాటక చేపట్టనున్న ఈ ప్రాజెక్టును తమిళనాడు వ్యతిరేకిస్తోంది. దీనివల్ల తమ రాష్ట్రంలోని



రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. కావేరి నదీ జలాల విషయంలో తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇక, మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్‌కు ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం భూమి పూజ నిర్వహించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తమ రైతుల హక్కులకు నష్టం జరుగుతుందనేది తమిళనాడు ప్రభుత్వ వాదన. ఈ విషయంలో గతంలో తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను ఇటీవలే సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం కేంద్ర నిపుణుల పరిధిలోకి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయబద్ధమైన చర్యలను వేగవంతం చేయాలని సీఎం విజయ్ ఆదేశించారు. మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ ద్వారా తమ రాష్ట్రానికి తాగునీటి సమస్య తీరుతుందని, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుందని కర్ణాటక ప్రభుత్వం చెబుతోంది.

## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

2026 జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు, అడ్మినిస్ట్రేటర్లకు లేఖ రాశారు. ప్రస్తుతం దేశంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యం, హెల్త్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా హాళ్లలో అన్ని అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మీ రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతంలో పరీక్షలు నిర్వహించే జిల్లా అధికారులు, అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, అలాగే ఇతర విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాల న్నారు. విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను కోరారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని ఆరోపించింది. ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ ??సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్-డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగు దల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమ యంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

**'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'**

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

**67.87 శాతానికి పెరుగుదల**

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్‌ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

# ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు చెబుతున్న ధరకు, వారు తెస్తున్న సామగ్రి ధరకు తేడా లేకుండా ఒకేలా ఉంది.

**సామాన్యులపై అధనపు భారం :**

కరీంనగల్ జిల్లాలో ఇందిరమ్మ పథకం మొదటి దశ 10,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో 8,992 ఇళ్లకు మార్కింగ్ చేసి పనులు మొదలుపెట్టారు.

బేస్‌మెంట్ ఫేజ్ 1,601, గోడల దశలో 981, స్లాబ్ దశలో 4,009 ఉన్నాయి. 1,057 నిర్మాణాలు పూర్తితో పాటు గృహ ప్రవేశాలు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 1,898 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం చేయాల్సి ఉంది.

ఇంటి స్థలం విషయంలో కొందరు కుటుంబ సభ్యుల మధ్య వివాదం ఉండగా, మరికొందరు భూమి కొరత కారణంగా నిర్మాణాలు ప్రారంభించలేకపోయారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగకుండా సర్కారు నియంత్రణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఇనుము, సిమెంట్ వంటి నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ఇసుక, మట్టి, కంకర, మొరం, కూలీలు, ఇంటి నిర్మాణంలో వాడే కర్రతో పాటు ఇతర సామగ్రి ధరలు ధరలు కూడా పెరుగుతుండటంతో ఇప్పుడు మరింత ఆర్థిక భారంగా మారుతోంది.

"ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సామగ్రి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆరు నెలల కిందటి కంటే ప్రస్తుతం ఎక్కువ ధరలుండటం, మేస్త్రీలు, సెంట్రింగ్ నిర్వాహకులు కూలీ ధరలు అమాంతం పెంచడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది"

నిర్మాణ సామగ్రి కొరతే కారణం : ప్రస్తుతం ఇంధన ధరలు పెరగడంతో ఇసుక సరఫరాకు మరింత డిమాండ్? పెరిగింది. ప్రభుత్వ సరఫరా అందని పరిస్థితుల్లో ప్రైవేటుగా కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు అదనంగా




చెల్లించాల్సి వస్తోంది. అలాగే సిమెంట్?, ఉక్కు, ఇటుక ధరలు సామాన్య పేదలకు అందని స్థాయికి చేరాయి. గతంలో ధరల నియంత్రణ కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, అవి కాగితాలకే పరిమితమయ్యాయి.

**రుణాలు, బిల్లుల సమస్యలు**

మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అనేక చోట్ల క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు, కూలీలు ముందుకు రావడం లేదని, దీంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలన్నా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సమాచారం.

**క్షేత్రస్థాయి చర్యలు అవసరం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయం సాధించాలంటే కేవలం నిధుల విడుదల సరిపోదని ప్రజలు చెబుతున్నారు. నిర్మాణ సామగ్రిపై ధరల నియంత్రణ, ఇసుక సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, రుణాల తక్షణ అమలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే పేదల ఇళ్ల కల నిజమవుతుందని, లేకపోతే ఆశలతో ప్రారంభమైన ఈ పథకం నత్తనడకనే సాగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహేష్ గౌడ్‌కు పొగపెడుతున్నారా...

**హైదరాబాద్ :** ఏం జరిగిందో తెలియదు. ఏం జరుగుతుందో కూడా తెలియదు. కాకపోతే మాడు వాసన వస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ఎవరు కూడా తమకేం తెలియదు అన్నట్టుగా మొహాలు పెడుతున్నారు.. కానీ ఇలా పార్టీ ప్రజల్లో పరువు పోగొట్టుకుంటుంటే.. ఆ తదుపరి ఏం జరుగుతుందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నది ఇదే.ఆ మీడియా ఛానల్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన అనుకూలమైన వార్తలు.. ప్రభుత్వానికి సంబంధించిన అడుకూలమైన కథనాలను అది ప్రసారం చేస్తూ ఉంటుంది. అటువంటి చానల్లో ఉన్నట్టుండి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వ్యతిరేకంగా కథనాలు ప్రసారమవుతున్నాయి. ఇది ఒక రకంగా ఆశ్చర్యాన్ని కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్ కు పొమ్మనలేక పగబెడుతున్నారా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. ప్రతిష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ క్యాడర్ కు దగ్గరగా ఉండటం లేదు.. ప్రభుత్వ పథకాలను ఆయన ప్రచారం చేయడం లేదు. విదేశాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమాల విభాగాలను కూడా అంతగా శక్తివంతం చేయలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా రెచ్చిపోతుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పెడుతోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉంటే.. మహేష్ కుమార్ గౌడ్ పెద్దగా పట్టించుకోవడంలేదని ఆ చానల్లో వరుసగా కథనాలు ప్రసారం అయ్యాయి.ఆ చానల్ యాజమాన్యంలో కొంతమంది వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత దగ్గర మిత్రులని తెలుస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆ ఛానల్ యాజమాన్యానికి సంబంధించిన దగ్గర వ్యక్తికి ఇవ్వలేదని.. అందువల్లే మహేష్ కుమార్ గౌడ్ మీద ఈ స్థాయిలో నెగిటివ్ వార్తలు ప్రసారం చేస్తున్నారనే వాదనలు లేకపోలేదు. అయితే



మహేష్ కుమార్ గౌడ్ ఆ చానల్ తనపై ప్రసారం చేసిన వ్యతిరేక కథనాల పట్ల స్పందించారు. మీడియా మీద గౌరవం ఉంది కాబట్టి తాను ఏమీ అనలేకపోతున్నారని.. కాలమే అన్నిటికి సమాధానం చెబుతుందని ఆయన ప్రకటించారు.ఆ చానల్ ప్రసారం చేసిన కథనాన్ని కాస్త పక్కన పెడితే మహేష్ కుమార్ గౌడ్ టీపిసిసి ప్రెసిడెంట్ అవ్వడానికి ముఖ్య కారకుల్లో రేవంత్ రెడ్డి కూడా. పైగా ఇటీవల ఆయన 2034 వరకు కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీ ముఖ్యమంత్రి అవతారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆ ప్రకటన చేసిన తర్వాత.. మహేష్ కుమార్ గౌడ్ బీసీ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం సీఎం రేవంత్ రెడ్డికి నచ్చలేదని తెలుస్తోంది. పైగా కాంగ్రెస్ పార్టీలో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఒక వర్గంగా.. రేవంత్ రెడ్డి మరొక వర్గం గా ఉన్నారని ప్రచారం జరుగుతుంది. అయితే మహేష్ కుమార్ గౌడ్ మీద ఇలాంటి కథనం ప్రసారం కావడం పట్ల కాంగ్రెస్లో ఉన్న అంతర్గత పోరు మరొకసారి బయటపడింది. కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారత దేశంలో మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది.. తమిళనాడులో అధికార భాగస్వామి పార్టీగా ఉంది.. అయితే కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణనే కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా ఉంది. ఎందుకంటే ఇక్కడ నాయకులు అధిష్టానానికి ఇప్పుడు బలమైన మద్దతు ఇస్తున్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత పోరుతో అసలుకే మోసం తెచ్చుకునే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# పోటెత్తుతున్న వాటర్ ట్యాంకర్లు..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటి కొరత తీవ్రమవుతోంది. దీంతో జలమండలి వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మే నెల మొదటి 20 రోజుల్లోనే నగరంలో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.సాధారణంగా ప్రతి ఏడూ ఏప్రిల్ నెలలో ట్యాంకర్లకు ఎక్కువ డిమాండ్ ఉండి, మే నెల వచ్చేసరికి కాస్త తగ్గుముఖం పట్టేది. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం మాత్రం భిన్నంగా మారింది. ఏప్రిల్ కంటే మే నెలలోనే ట్యాంకర్ల కోసం బుకింగ్‌లు పోటెత్తుతున్నాయి. గత సంవత్సరం మే నెల మొత్తం మీద కేవలం 1.69 లక్షల ట్యాంకర్ల డిమాండ్ మాత్రమే ఉండగా, ఈసారి మే 20వ తేదీ నాటికే ఆ సంఖ్య 2.60 లక్షలకు చేరింది. రాబోయే రోజుల్లో వర్షాలు పడేవరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.భవిష్యత్తులో నీటి సరఫరాలో మరిన్ని ఇబ్బందులు వస్తాయేమోననే ఆందోళనతో నగరవాసులు పెట్రోల్ కొరత ఏర్పడినప్పుడు నిల్వ చేసుకునే విధంగా, ముందస్తుగా ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారు. అవసరం




లేకపోయినా ముందే ట్యాంకర్లను తెప్పించుకుని నిల్వ చేసుకుంటుండటంతో సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. దీనివల్ల నిజంగా నీటి అవసరం అత్యవసరంగా ఉన్నవారికి సకాలంలో ట్యాంకర్లు అందక ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఒత్తిడిని అధిగమించడానికి, ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లోనే సరఫరా చేసేలా జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది.హైదరాబాద్ నగరంలో గడిచిన మూడేళ్ల కాలంలో మే నెల మొదటి 20 రోజుల్లో సరఫరా చేసిన వాటర్ ట్యాంకర్ల గణాంకాలను పరిశీలిస్తే డిమాండ్ ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టమవుతోంది. 2024 మే 20వ తేదీ నాటికి నగరంలో 1,18,191 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయగా, 2025 నాటికి ఆ సంఖ్య 1,69,347 ట్యాంకర్లకు పెరిగింది. ఇక ఈ సంవత్సరం (2026) మే నెలలో ఎండల తీవ్రత తీవ్రరూపం దాల్చడంతో, మే 20 నాటికే రికార్డు స్థాయిలో ఏకంగా 2,59,809 ట్యాంకర్ల నీటిని జలమండలి సరఫరా చేయాల్సి వచ్చింది. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లు ఆల్‌టైమ్ హై రికార్డును నమోదు చేశాయి.

## మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని, అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్లు చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు.

**ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే**

మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు.

**మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన**

రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గాస్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. "మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి మహిళలతో రైస్ మిల్లులు పెట్టించే బాధ్యత తీసుకుంటాం. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గౌడౌన్లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. దళారులు, వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని గుర్తించి ఇకపై మహిళా సంఘాల వద్దే వడ్లు భద్రపరుస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదు. మహిళలను బస్సులకు యజమానులు చేశాం. అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టండి. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండి. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఈ ప్రభుత్వం కలకాలం ఉంటుంది"

## నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం

-మొదటిపేజీ తరువాయి

ఉందని చెప్పింది. ఈ ఏడాది మాన్‌సూన్ సీజన్‌పై ఎల్‌నినో ప్రభావం పడనుందని.. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో దీని ప్రభావం చూపనుందని వెల్లడించింది. దీంతో తెలంగాణలో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురవగా.. ఘట్‌కేసర్‌లో వడగాళ్ల వర్షం పడింది.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

మెదక్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షం కారణంగా జిల్లా కేంద్రంలోని గంగినేని థియేటర్ సమీపంలో రోడ్ జలమయమైంది. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం కలిగింది. జిల్లాలోని ర్యాలమడుగు గ్రామంలో వర్షం కారణంగా ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నెలకొరిగింది. ఇదే తరహాలో మంభోజిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షంతో పాటు ఈదురు గాలుల కారణంగా 3 విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

తడిసి ముద్దయిన వడ్లు వర్షం కారణంగా మెదక్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం బస్తాలు తడిశాయి. మగ్దుంపూర్ కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన 2 లారీల వడ్లు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం తడిసిపోవడంతో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

**ఈదురు గాలులకు చెట్లు నేలమట్టం**

సూర్యాపేట జిల్లాలోని పాలకవీడు మండలంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతంలోని కొన్ని చోట్ల ఈదురు గాలులకు అనేక చెట్లు నేలమట్టం అయ్యాయి. ఒరిగిన విద్యుత్ స్తంబాలు, తెగిన విద్యుత్ వైర్లు కారణంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదులుగాలుల కారణంగా జిల్లాలోని పాలకవీడు మండలం చెరువు తండా గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలి ఇంటి పైకప్పుగా ఉన్న రేకులు నేలమట్టం అయ్యాయి. దీంతో ఇంట్లోని సామాగ్రి తడిసి ముద్దయింది. దీంతోపాటు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా ఆస్తి నష్టం వాటిల్లింది.

## వారి రేషన్ కార్డు రద్దు

-మొదటిపేజీ తరువాయి

ఉండటం, ఐటీ రిటర్న్లు దాఖలు చేసేవారిని గుర్తించి అనర్హులుగా ప్రకటిస్తున్నారు.

**ప్రభుత్వ విచారణలో తేటతెల్లం..**

ఇక అధిక జీతాలు పొందుతున్న ప్రైవేట్ ఉద్యోగులను కూడా గుర్తించి రేషన్ కార్డు కట్ చేస్తున్నారు. కొంతమంది తప్పుడు సమాచారంతో రేషన్ కార్డు పొంది ఇన్నాళ్లూ ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. దీంతో వీరిని గుర్తించే ప్రక్రియను రేవంత్ సర్కార్ చేపట్టి అనర్హులను ఏరివేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే కొంతమంది కూడా రేషన్ కార్డు పొంది ఉన్నారు. ఇక నెలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు జీతాలు పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డు కలిగి ఉన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కొంతమంది ఇప్పటివరకు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో కొనసాగడం వల్ల వారి వివరాలు తెలియలేదు. కానీ తల్లిదండ్రుల నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొంతమంది కార్డులు పొందారు. దీంతో వీరి వివరాలు ఇప్పుడు బహిర్గతం కావడంతో గుట్టు రట్టయింది. డేటా విశ్లేషణ, అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో వీళ్లు అనర్హులుగా ఉన్నట్లు బయటపడింది.

**వీరి రేషన్ కార్డు కట్**

-గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి ఉండటం

-7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉండటం

-వార్షిక ఆదాయం రూ.6 లక్షల కంటే ఎక్కువగా ఉండటం

-ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లిస్తూ ఉండటం

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

**ప్రియుడితో కలిసి హత్య చేసి, జేసీబీ సహాయంతో మృతదేహం పూడ్చివేత**

**సంగారెడ్డి** వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడని భర్తను భార్యే హతమార్చింది. పైగా ప్రియుడితో కలిసి మృతదేహాన్ని జేసీబీ సహాయంతో పూడ్చివేసింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో నివసిస్తూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కల్పన నర్సుగా పని చేస్తోంది. కొన్ని నెలలుగా ఎల్గోయి గైని పండరి అలియాస్ చింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్నాడని ఈ నెల 16వ తేదీన భర్త ముత్యంరెడ్డిని హతమార్చింది. చనిపోయిన తన సోదరుడికి సమాధి కట్టిస్తామని చెప్పి జేసీబీ సహాయంతో గ్రామ శివారులోని తన పొలంలో గుంత తవ్వించి, భర్త మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. తరువాత ఈ నెల 18వ తేదీన భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది నిందితురాలు. విచారణ క్రమంలో అనుమానం వచ్చి నిలదీయగా, తన ప్రియుడితో కలిసి తానే ముత్యం రెడ్డిని హతమార్చినట్లు అంగీకరించింది. దీంతో 9 రోజుల తరువాత పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి...







**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి**
**డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి యాతాలకుంట**
**టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 25**ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు. 1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే-25 :**జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు. వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## గార్ల రైతుల గొంతు కోసే “లిఫ్ట్” ప్రతిపాదనలను సహించబోం.. 98 జీవోను తక్షణమే రద్దు చేయాలి!



శిలంశెట్టి రమేష్ బిఆర్ఎస్ నాయకులు ?మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఇచ్చిన లేఖపై గార్ల మండల రైతుల తరుపున తీవ్ర నిరసన. ?మున్నేరు జలాలపై మొదటి హక్కు గార్ల మండలానికే ఇవ్వాలని డిమాండ్ “98 జీవోకు గార్ల మండల రైతాంగం వ్యతిరేకం కాదు” అని తప్పుడు వాదనలు తెరపైకి తెస్తూ... మున్నేరుపై ఒక లిఫ్ట్ ఏర్పాటు చేసి గార్ల చెరువును నింపుతామనే సాకుతో గౌరవ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి లేఖ సమర్పించడాన్ని గార్ల మండల రైతాంగం, ప్రజల పక్షాన తీవ్రంగా నిరసిస్తున్నాను. ఈ లేఖ గార్ల మండల రైతుల సుదీర్ఘ ప్రయోజనాలను, వారి హక్కులను తాకట్టు పెట్టడమే. ?వాస్తవాలను పక్కదారి పట్టించే కుట్ర 98 జీవో వల్ల గార్ల మండలంలోని వేలాది ఎకరాల ఆయకట్టుకు, రైతాంగానికి జరిగే భారీ అన్యాయాన్ని కప్పిపుచ్చడానికే ఈ “లిఫ్ట్ ద్వారా గార్ల చెరువు నింపుతాం” అనే తప్పుడు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. కేవలం ఒక చెరువును నింపే ఆశ చూపి, గార్ల మండలానికి దక్కాల్సిన మున్నేరు జలాల శాశ్వత హక్కును కాలరాయడం దుర్మార్గం. ?మున్నేరుపై మొదటి హక్కు గార్లదే: మున్నేరు ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే నీటి కేటాయింపుల్లో ప్రథమ ప్రాధాన్యత స్థానికంగా ఉన్న గార్ల మండలానికే ఇవ్వాలి. ఇక్కడి రైతుల అవసరాలను, భూములను ఎండబెట్టి, ఇతర ప్రాంతాలకు తరలించే ఏ ప్రతిపాదననైనా మేము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం. ?98 జీవోను రద్దు చేయాల్సిందే: గార్ల మండల రైతుల భవిష్యత్తుకు ఉరితాడులా మారిన 98 జీవోను ప్రభుత్వం తక్షణమే పూర్తిగా రద్దు చేయాలి. ఇక్కడి రైతులెవరూ ఈ జీవోకు అనుకూలం కాదు. రైతుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదు. ?ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు హెచ్చరిక: గార్ల మండల రైతులు 98 జీవోకు వ్యతిరేకం కాదంటూ మంత్రి గారికి ఇచ్చిన లేఖను తక్షణమే ఉపసంహరించుకోవాలి. కంటితుడుపు లిఫ్ట్ పథకాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి 98 జీవోను రద్దు చేయకపోతే, గార్ల మండల వ్యాప్తంగా ఉద్యమాలను, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం.

## ధరల నియంత్రణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విఫలం

**పదేపదే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి కార్పొరేట్లకు అండగా మోడీ**
**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్**



**గార్ల,మే 25 (అక్షర రేఖ)** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేపదే ప్రజలపై భారాలు మోపుతున్నదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడిచిన 12 రోజుల వ్యవధిలో 8 రూపాయల వరకు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున భారాలు మోపిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమేనని తెలిపారు. ధరల నియంత్రణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని పేర్కొన్నారు. పదే పదే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కార్పొరేట్ లకు మోడీ అండగా నిలుస్తున్నారని తెలిపారు.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే కేవలం వాహనాలు నడిపేవారే నష్టపోరని,అది ప్రజల దైనందిన బడ్జెట్‌ను నేరుగా దెబ్బ తీస్తుందని తెలిపారు. ?లారీలు, రవాణా వాహనాల ఖర్చులు పెరుగుతాయని, ?దీనివల్ల కూరగాయలు, పాలు, పప్పులు, మందులు వంటి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా పెరిగిపోతాయని తెలిపారు. అలాగే వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ?మన దేశంలో వ్యవసాయం చాలా వరకు డీజిల్ ఇంజన్లు, ట్రాక్టర్లపై ఆధారపడి ఉందని,డీజిల్ ధరలు పెరిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు భారీగా పెరుగుతుందని,ఇది దేశ ఆహార భద్రతకే ప్రమాదకరంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని చెబుతూనే ప్రజలపై పెనుభారాలు మోపు చున్నారని, భారాలు బిజెపి ప్రభుత్వాన్ని, ఆ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

## 20 వేల మెట్రిక్ టన్నుల గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ 25** పెద్దపల్లి జిల్లా,ఎలిగేడ్ మండలం,లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో 15 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 20 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి ప్రభుత్వ విప్ మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వచ్చిన తరువాత పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని అదేవిధంగా రైతులకు బోనస్ ఇచ్చి వ్యవసాయ ఉత్పత్తులను పెంచిన సందర్భంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ బాధ్యత పెరిగింది,దాని నిర్మాణాల్లా ఆవశ్యకత పెరిగిందన్నారు...ఇప్పటికి 35 చోట్ల గోడౌన్ నిర్మాణములు జరుగుతున్నాయి అన్నారు..ఇంకోక 15 చోట్ల ప్రభుత్వం స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు..ఇన్ని సంవత్సరాలలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ లు ఉంటే ఈ రెండు సంవత్సరాలలో మరోక ఐదు లక్షల టన్నుల గోడౌన్ లను పెంచి పది లక్షల టన్నుల కెపాసిటీనీ గిడ్డంగుల సంస్థ నిర్మాణం చేపట్టబోతుందని తెలిపారు..ఈ ప్రాంతం రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోడౌన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు సూచించారన్నారు,వీలైనంత తొందరగా గోడౌన్ పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు....

## ప్రేమతో పెంచుకున్న కుక్కల కు ఓర్వలేక విషం పెట్టి ప్రాణాలు తీసిన ఆరుట్ల వెంకటయ్య



**అక్షర్ రేఖ రిపోర్టర్ మే 25 యాచారం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోనియాచారం మండలంలో చిం తుల్ల గ్రామంలో 9 కుక్కలకు అన్నంలో విషం కలిపి తొమ్మిది కుక్కల ప్రాణాలు తీశాడు ఇలాంటి పాపిష్టి దుర్మార్గుని ఊరికేనే వదిలిపెట్టొద్దు నోరులేనివి చంపేస్తే ఏం లాభం ఏమొస్తుంది ఇవ్వాలా కుక్కల ప్రాణాలు తీశాడు రేపు కోళ్లు ఆవులు బర్రెలు కూడా చంపేయొచ్చని అనుమానం కలుగుతుంది ఆయన పక్కనే ఉన్నటువంటి అన్న 7 కుక్కల బాయి దగ్గర సాదుకున్నాడు బాయి దగ్గర కాపలాగా ఉంటాయని అన్నము గంజి పాలు పెట్టి పెంచాడు అలాంటి కుక్కల ప్రాణాలు తీశాడు అని అంటున్నారు.అందుకే ఇలాంటి వాడిని ఎప్పటికీ వదిలి పెట్టొద్దు. అవసరమంటే పోలీసులకు అప్పచెప్పాలి ఇదే పద్ధతిలో యాచారం మండల కేంద్రంలో ఇలానే కొంతమంది దుర్మార్గులు కలిసి వీధికుక్కలను చంపేసి గుంతలో పాతి పెడితే లేనిపోని సాగులతో విషయాన్ని మబ్బి పెడితే తెలియదనుకున్నారు. కానీ ఇంటలిజెన్స్ ఉంటారన్న సంగతి మర్చిపోయారు పోలీస్ చెవిలో పడింది ఫోన్ కాల్ ద్వారా.ఢిల్లీ నుండి ఆఫీసర్స్ వచ్చి పాతిపెట్టిన కుక్కలను బయటికి తీసి పోస్టుమార్టం చేసి ఈ దుర్మార్గులను కేస్ బుక్ చేసి జైలుకు పంపిన సంగతి మరువకముందే చిం తుళ్ళ.గ్రామంలో ఇంత ఘోరం జరిగాయి. ఇలా రైతులు ఎంతోమంది ఉన్నారు గ్రామంలో కానీ ఏనాడు కూడా ఇలాంటిఘోరమా అని చుట్టుపక్క రైతులు అంటున్నారు కుక్కల ప్రాణాలు తీసిన దుర్మార్గుల పైన చర్య తీసుకోవాలి కోరారు

## గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు...



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ 25** జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జగిత్యాల రూరల్,జాబితాపూర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు..నిర్ణీత గడువులోపు గోడౌన్ నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.. పనుల్లో జాప్యాన్ని ఏ మాత్రం సహించబోమని అధికారులను హెచ్చరించారు.. నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన సామగ్రిని మాత్రమే వినియోగించాలని అధికారులకు సూచించారు..రైతులకు ఉపయోగపడే గోడౌన్ లను త్వరగా,నాణ్యంగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. గోడౌన్ నిర్మాణం పూర్తి అవసరం ముఖ్యంగా స్థానిక రైతులకు ఉన్న నేపథ్యంలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు...

## మహిళల ఆర్థిక ప్రగతికే మున్సిపాలిటీ ప్రాధాన్యత

**చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**




**జగిత్యాల, మే25, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ లో భాగముగా ఏర్పాటు చేసిన పట్టణ మహిళా సమావేశం స్థానికంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘాల బలోపేతం, లీడర్ల మార్పిడి,ఇందిరా మహిళా శక్తి ప్రగతి ఆడిట్ నివేదికలపై చర్చించారు. ఐదు సూత్రాలు పాటిస్తున్న ఉత్తమ సంఘాలను సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఇంటా తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందిస్తూ స్వచ్ఛ జగిత్యాలగా మార్చాలని కోరారు.?చదువు రాని మహిళలకు ఉల్లాస్ ప్రోగ్రామ్ ద్వారా అక్షరాస్యత నేర్పి, పరీక్షలు రాయించడం పట్టణానికే గర్వకారణమని అభినందించారు. ?తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ‘మహాలక్ష్మి’ ఉచిత బస్సు ప్రయాణం, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే ‘ఇందిరా మహిళా శక్తి’ పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, బొల్లరపు స్వప్న గిరిధర్, అరవ లక్ష్మీ, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, బడుగు పద్మ రాజేందర్, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, కోరుకంటి రాము, కూతురు శేఖర్, కమలుద్దిన్, రాజియోద్దీన్, అయూబ్ ఖాన్, సాయికిరణ్, డియంసి సునీత, టీయంసీ రజిత, సి. ఓ లు, మెప్మా సిబ్బంది, ఆర్ పి లు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు మరియు మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గార్ల పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయండి !

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,**
**గార్ల సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్**
**ఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు కొరకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలిసిన ఎమ్మెల్యే కోరం,సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్**

**గార్ల, మే 25(అక్షర రేఖ)** ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం గార్ల మండలనకు మున్నేరు పై ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరుచేయుట వలన మండలంలో గల చెరువులు నిండి సుమారుగా 5000 ఏకరములకు సాగునీరు అందుతుంది మరియు ఈ నీరు రైతులకు రెండు పంటలకు ఉపయోగపడుతుంది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంజూరు చేయటం ద్వారా ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలోని గార్ల మండల రైతాంగం తరపున మీ దృష్టికి ఒక ముఖ్యమైన అంశాన్ని తీసుకురావడం జరుగుచున్నది. గార్ల మండలం గుండా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలువతో పాటు మున్నేరు నుండి పాలేరు రిజర్వాయర్కు అనుసంధాన కాలువ కూడా వెళ్లుచున్నది. గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కొరకు గార్ల మండలంలోని రైతులు సుమారు 200 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. అనంతరం గత ప్రభుత్వ కాలంలో గార్ల మండలం గుండా రావలసిన ప్రధాన కాలువ మార్గం మళ్లించబడిన కారణంగా గార్ల మరియు బయ్యారం మండలాలు సాగునీటి పరంగా వెనుకబడి పోయినవి. అయినప్పటికీ రైతులు ప్రాజెక్ట్ ప్రయోజనార్థం భూములు ఇచ్చి సహకరించారు. ప్రస్తుతం మున్నేరు వరద జలాలను లింకు కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్కు మళ్లించుటకై ప్రభుత్వం జీఓ నెంబర్.98,ఈ సంవత్సరం ఏప్రిల్ 17న ఈ ప్రాజెక్ట్ కొరకు కూడా గార్ల మండల రైతులు సుమారు 300 ఎకరాల భూమిని భూసేకరణకు ఇవ్వవలసి వస్తున్నందున. మొత్తంగా గార్ల మండలంలో దాదాపు 500 ఎకరాల భూమి సాగునీటి ప్రాజెక్టుల కొరకు వినియోగించబడుచున్నది. మా మండల రైతులు సాగునీటి ప్రాజెక్టులకు వ్యతిరేకం కారు. అయితే గార్ల మండలానికి నేరుగా ప్రయోజనం చేకూరే విధంగా మున్నేరు నదిపై ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయవలసిందిగా వినమ్రంగా ప్రార్థించుచున్నాము. ఈ ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని సుమారు 7 నుండి 8 చెరువులు నిండి, దాదాపు 5,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలదు. దీనివల్ల రైతాంగానికి విశేష ప్రయోజనం కలిగి, మండల




వ్యవసాయాభివృద్ధికి దోహదపడును. అందువలన గార్ల మండల ప్రజల మరియు రైతాంగం ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని, మున్నేరు నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేయవలసిందిగా మనవి చేస్తున్నట్లు గా పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఎమ్మెల్యే కనకయ్య చేసిన వినతి తో స్పందించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## గౌడ్ అన్నల జీవనాధారంపై దాడి....

**తవనాలను తగలబెట్టిన వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలి....**
**గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల నరేందర్, చావగాని ఉపేందర్ డిమాండ్....**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ తిరుమలాయపాలెం మే 25** తిరుమలాయపాలెం మండలం లోని దమ్మాయిగూడెం గ్రామం లో కల్లుగీత కార్మికుల జీవనాధారమైన ఈతవనాలను అన్యాయంగా తగలబెట్టడం తీవ్ర ఆవేదన కలిగించే ఘటన అని గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి చావగాని ఉపేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేడిదపల్లి డొంక సమీపం లో ఉన్న ఈత వనాలను వారు పరామర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా ఈత చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గౌడ్ కుటుంబాల పొట్టపై కొట్టేలా అధికారులు వ్యవహరించడం బాధాకరమన్నారు. వేసవి కాలంలో ఈతవనాలకు నిప్పంటించడం వల్ల వందలాది గీత కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఒక ఈతచెట్టు పెరిగి గీతకు పనికిరావడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుందని, అలాంటి చెట్లను క్షణాల్లో దహనం చేయడం అమానుషమని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు ప్రజల జీవనాధారాన్ని కాపాడాల్సింది పోయి, వారి కష్టాలను మరింత పెంచేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న బాధ్యులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గీత కార్మికులకు తక్షణ నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇకపై ఎక్కడైనా ఈతవనాలకు హాని కలిగించే చర్యలు జరిగితే గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గౌడ్ అన్నల జీవనాధారమైన ఈతవనాలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, గీత కార్మికుల కష్టాలను గుర్తించి వారికి భరోసా కల్పించాలని నాయకులు కోరారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలి...

**తుగ్గలి:** ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం శాంతి సమావేశం నిర్వహించారు.జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హిందూ,ముస్లిం మత పెద్దలు,గ్రామ ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ బక్రీద్ పండుగను సోదరభావంతో,మత సామరస్యంతో జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు,గొడవలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పండుగ వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని,వదంతులు నమ్మవద్దని సూచించారు.మత పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటున్నామని,పోలీసుల సూచనల మేరకు పండుగను ప్రశాంతంగా జరుపుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడి వెంకటస్వామి, ఉప్పర్లపల్లె శ్రీనివాస గౌడ్,రాము నాయక్, జొన్నగిరి పోలీస్ సిబ్బంది,ఇరు మతాలకు చెందిన పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి:

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని,అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ,అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలు..... సీఎం రేవంత్ రెడ్డి

**ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాలకు వర్చువల్ గా శంకుస్థాపన**
**మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కుల ఏర్పాటు**
**మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం**
**సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.... మహిళలు ముందుండాలి**
**మహిళా సంఘ భవనాల శంకుస్థాపన, ఇందిరమ్మ చీరల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే-25:** మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూల స్తంభాలని, మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు వర్చువల్గా శంకుస్థాపన చేయడంతో పాటు మహిళల కోసం రూపొందించిన నూతన డిజైన్ ఇందిరమ్మ చీరలను ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో పాటు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులు ఖమ్మం కలెక్టరేట్ నుండి వర్చువల్ గా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు నిర్వహించే వ్యాపారాలు సొంత భవనాల నుంచి సాగేందుకు ప్రభుత్వం అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సిరివెన్నెల ఎఫ్.పి.ఓ కృష్ణవేణి, ఖమ్మం జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కొట్టే విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘ భవనాల నిర్మాణం కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పాల్గొంటున్నారని తెలిపారు. ఇందిరా మహిళా డైరీ, పెట్రోల్ బంక్‌లు, మహిళా మార్ట్‌లు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు వంటి అనేక కార్యక్రమాలను మహిళల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ప్రత్యేకంగా భవనాలు కేటాయిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీరామ్, సంబంధిత అధికారులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి..

**-ఏరియా జీఎం ఎం విజయభాస్కర్ రెడ్డి**




**రెబ్బెన, (అక్షర రేఖ) :** బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ పై అన్ని విభాగాల . అధిపతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పన్నెండవ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. జూన్ 2 వ తేదీ న నిర్వహించనున్న వేడుకల ఎజెండా, నిర్వహణ బాగుండాలని ఆదేశించారు. వేడుకల కోసం శ్రీ భీమన్న మైదానం, జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్,ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డివైసిఎం ఓ. పాండురంగా చారి. డీజీఎం ఐ ఈ డి ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ హెచ్ ఓ డి ఎస్ వి . రాజేశ్వర్ రావు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



**జగిత్యాల, మే25, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్గల్ గ్రామంలో అక్రమంగా రవాణా అవుతున్న 1675 గ్రాముల (సుమారు 1.6 కిలోల) గంజాయిని జగిత్యాల రూరల్ మరియు సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు.నిందితుల అరెస్ట్: ఈ వ్యవహారంలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి



**జగిత్యాల జిల్లా మే25 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** గత వారం రోజులుగా వీస్తున్న వడ గాల్పులకు, వేడికి తట్టుకోలేక వడదెబ్బతో ఆదివారం రోజున వృద్ధురాలు మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లెలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానేరు శంకరవ్వ (98) శనివారం రోజు అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులకు వెంటనే గమనించి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ శంకరవ్వ ఆదివారం మృతి చెందారు. గత నాలుగు రోజులుగా వీస్తున్న వడ గాలుపులకు, వేడికి తట్టుకోలేక వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గోడౌన్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి..

**లిరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ర్గాయల నాగేశ్వరరావు..లి**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 25** కరీంనగర్ జిల్లా,తిమ్మాపురం మండలం,నూస్తులాపూర్ గ్రామంలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు.. గోడౌన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సృష్టమైన ఆదేశాలు జారీ చేశారు.. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి,అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సృష్టమైన ఆదేశాలు జారీ చేశారు..నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు..పనుల్లో నిర్లక్ష్యం చేయోద్దని సూచించారు..గోడౌన్ నిర్మాణ వేగం,మెటీరియల్ వాడకంపై ఆయన ఆరా తీశారు.. గోడౌన్ నిర్మాణం పటిష్టంగా ఉండాలని,నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు..ఈ కార్యక్రమంలో యస్.ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య**



**తరిగోప్పుల(అక్షర రేఖ)మే:25** జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, ఆధ్వర్యంలో, తరిగొప్పుల మండల కేంద్రంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ సుంకు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పులి బాలయ్య అధ్యక్షతనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన మహిళ సంఘం భవనాలకు భూమి పూజ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, పోతారం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఒక వైపు అభివృద్ధి, మరొక వైపు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. మహిళలకు ఐక్యత చిహ్నంగా స్వశక్తి సంఘాలకు బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయడానికి ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 26 వేల కోట్లు బ్యాంక్‌ల ద్వారా వడ్డీలేని రుణాలు అందించారన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి రేవంత్ సర్కార్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. పోతారం గ్రామానికి మహిళా భవనం మంజూరైనందున తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, అదేవిధంగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమాలలో తరిగొప్పుల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్లు, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, ఈవో అధ్యక్షురాలు, సిఏలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం..

**రెబ్బెన, (అక్షర రేఖ) :** బెల్లంపల్లి ఏరియా జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి కార్మికులు, టౌన్‌షిప్ నివాసితుల పెండింగ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి) ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉన్నత స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ లిలిశ్రీ విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్. తిరుపతి నేతృత్వంలో గుర్తింపు యూనియన్ ప్రతినిధులు కార్మికుల ప్రధాన సమస్యలను జీఎం ముందు ఉంచారు. ఈ సమావేశంలో యాజమాన్యం తరపున జనరల్ మేనేజర్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ మచ్చగిరి నరేందర్ , డివైసిఎంఓ బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రాజేశ్వరరావు , సివిల్ డీజీఎం భాష , ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి గారు, డీజీఎం ఐఈ (డిజిఎం ఐ ఈ డి) బెహరా , డీజీఎం వర్క్ షాప్ జ్ఞానేశ్వర్ ఎస్ ఓ టు జి ఎం మధు, సి హెచ్ పి ,ఇంజనీర్ కోటయ్య పాల్గొన్నారు. యూనియన్ ప్రతినిధులు సమావేశంలో ఈ క్రింది ప్రధాన అంశాలను ప్రస్తావించి, తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు తాగునీటి పైప్‌లైన్ల ఆధునీకరణ: టౌన్‌షిప్‌లో పాతబడిన, తుప్పు పట్టిన పైప్‌లైన్ల స్థానంలో వెంటనే కొత్త. హెచ్ డి పి వి సి పైప్‌లైన్లను ఏర్పాటు చేసి నీటి వృధాను, కలుషితాన్ని వారించాలని కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు బెల్లంపల్లి ఏరియాలో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులకు, స్థానికంగా అందుబాటులో ఉన్న క్వార్టర్లను వెంటనే కేటాయించాలి.ప్రమోషన్ల మంజూరు సెప్టెంబర్ 2025 సైకిల్‌లో సాంకేతిక కారణాల వల్ల ప్రమోషన్లు రాకుండా మిగిలిపోయిన అర్హులైన మిగతా ఉద్యోగులందరికీ వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని.బొగ్గు రవాణాలో భద్రత:లిలి ఖైరాగూడ



నుండి సిహెచ్ పి కి బొగ్గును రవాణా చేసే లారీలపై విధిగా తార్పాలిన్ షీట్లను కప్పడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి.కమ్యూనిటీ హాల్ మౌలిక వసతులు కల్పించాలని మదారంలోని కమ్యూనిటీ హాల్‌లో సరైన వాష్‌రూమ్ మరుగుదొడ్డి సదుపాయాలను కల్పించాలని.పారిశుధ్యం ఆరోగ్యం టౌన్‌షిప్‌లో పందుల సంచారాన్ని నియంత్రించి, డ్రైనేజీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ యాంటీ-లార్వా స్ప్రేయింగ్ చేయించడం ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని ఇండోర్ గేమ్స్ సదుపాయంహ సి ర్ క్లబ్ సమీపంలో ప్రత్యేక గదులను కేటాయించి, కార్మికులు వారి పిల్లల కోసం క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ పరికరాలను సమకూర్చాలి. సెక్యూరిటీ సిబ్బందికి రక్షణ. కొరకై రోడ్లపై మెటీరియల్ పంపిణీ సమయంలో సెక్యూరిటీ సిబ్బంది ఇబ్బంది పడకుండా సరైన పంపిణీ పాయింట్లు రవాణా సౌకర్యాలు కల్పించాలి. యూనియన్ లేవనెత్తిన ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి , ప్రాజెక్ట్ ఆఫీసర్ మచ్చగిరి నరేందర్ ఇతర అధికారులు, బడ్జెట్ పరిమితులు నిబంధనలకు లోబడి పనులన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు శేషశైనా రావు, జూపాక రాజేష్, బి. జగ్గయ్య, ఎస్. ఆనంద్, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజా పాలన హరీష్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య సేవలు కుప్పకూలాయని మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తాండూరులో అంబులెన్స్ రాక రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై మహిళ ప్రసవించడం, భద్రాచలంలో వాహనం లేక మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన 108 అంబులెన్స్, పరమపద వాహనాలను నిర్వీర్యం చేశారని మండిపడుతూ.. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అత్యవసర సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసుకున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘటనలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.'వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మనివ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని



భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపోయాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్లడానికి వాహనాలు లేవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు 108 అత్యవసర సేవల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మృతదేహాలను ఉచితంగా తరలించేందుకు పరమపద వాహన సేవలను ప్రవేశపెట్టామని హరీష్ రావు గుర్తుచేశారు. నాడు పేదల పాలిట రక్షణ కవచాలుగా ఉన్న ఈ ఉచిత సేవలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్వీర్యం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇవి కేవలం పరిపాలనాపరమైన సాధారణ లోపాలు మాత్రమే కావని.. అత్యవసర పరిస్థితులు, అనారోగ్యం, ప్రసవాలు, మరణాల సమయంలో పూర్తిగా ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడే నిరుపేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇవి నిలువెత్తు సాక్ష్యాలని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, తక్షణమే అత్యవసర ఆరోగ్య సేవలను పునరుద్ధరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో 108 అంబులెన్స్‌లు, శవవాహన సేవలు నిరంతరాయంగా, సక్రమంగా పనిచేసేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘోర పరిణామాలకు కారణమైన అధికారులను, వ్యవస్థలను జవాబుదారీలను చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు జీవితంలోనూ, అత్యవసర సమయాల్లోనూ, ఆఖరికి మరణంలోనూ కనీస మానవీయ గౌరవాన్ని పొందే హక్కు ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఆయన తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

# అర్హతలులేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు. నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. గౌరవ నిరంజన్ రెడ్డి పత్రికా సమావేశంలోని ముఖ్యాంశాలు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయింది. రైతులు తమ ఆగ్రహ జ్వాలలు ,నిరసన తెలిపారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసిపోయింది.యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూసారు.సి.ఎం. మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం అని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అమ్ముకోలేని దుస్థితి.కె.సి.ఆర్ హయాములో ప్రతి గింజా కొన్నాం.కె.సి.ఆర్ తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజా కొని రైతులను ఆదుకున్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ లోపం.5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం



పండింది.లారీలు,ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ ఇచ్చారు.ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగింది.సివిల్ సప్లైస్ అధికారికి స్టీఫెన్ రవీంద్ర కి నా డిమాండ్ అర్హతలేని ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశం. పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారు విచారణ చేపట్టాలని డిమాండ్.మంత్రి,ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.జిల్లాలో 57మిల్లులో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నారు. మిగతా మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదు.పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్ల కు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.మిల్లర్ల సంఘం అధ్యక్షులుపై కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.సోలీపూర్ కు సంబంధించిన మిల్లర్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం గండి అయిన ధాన్యం కేటాయింపు.ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ చేపట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్.కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుంది.45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చింది.రైతులను గాలికి వదిలేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది.అక్రమార్కులకు ప్రభుత్వం అండగా నిలిచింది.90శాతం పాడి ఆరు పెద్ద మిల్లులకు పోతుంది విచారణ చేయాలి.రైతులతో తరుగు,తాళ్లు తీసివేయడం ముమ్మాటికి ప్రశ్నిస్తాం.మిల్లర్లతో ప్రైవేటు సంభాషణలు చేయడంలో మంత్రి, ఏం.ఎల్. ఏల ఔచిత్యం ఏమిటి.ప్రశ్నించే గొంతుకలను పోలీసులను అడ్డం పెట్టుకొని ఆపలేరు.శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయింది నేటికి హంతకులను పట్టుకోలేదు.ఇది ముఖ్యమంత్రి వైఫల్యం. వెంటనే శ్రీధర్ రెడ్డి హంతకులను పట్టుకోవాలి. రైతుల అగచాట్లు,హరిగోసను గమనించిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్. పత్రికా సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి,పలుస.రమేష్ గౌడ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాణిక్యం,వనం.రాములు,జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,సయ్యద్. జెమిల్, బాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,

### "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

**రుద్రవరం :** మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మండలంలోనికోటకొండ గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందువలన రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని డాక్టర్ సహదేవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ ఏ ఆర్ ఎస్ మార్టేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ లో వర్షాలు తక్కువగా ఉండడం వలన వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ కాల పరిమితి బెట్టను తట్టుకోగల పంటలైన ఆపరాలు పప్పు దినుసులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు ముందుగా జీలుగా జనము లేదా పిల్ల పెసర పిఎండిఎస్ కిట్లను భూమిలో వేసి కలదున్ని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. వరిలో విచక్షణా రహితంగా ఎరువులు వాడకం తగ్గించి తగు మోతాదులో ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అదిక ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.అలాగే తెజెస్వర్ రావు శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ ధరలను సొంతంగా నిర్ణయించుకొని మంచి లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ మంజునాథ్ ఆర్ ఎ ఆర్ఎస్ నంద్యాల మాట్లాడుతూ వివిధ రకాల పంటలలో వచ్చే చీడపీడల యాజమాన్యం వాటి పైన నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. రైతులు తప్పనిసరిగా డ్రోన్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల బృందం సమన్వయ కర్త డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన వెంటనే మేలైన విత్తన ఎంపిక ముఖ్యమని విత్తనం మంచిదైతే పంట దిగుబడులు బాగుంటాయని రైతులకు తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయం ఇప్పటికీ జరుగుతున్న వ్యవసాయం గురించి వాటి తారతమ్యాలు పంట మార్పిడి వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందించడం జరిగినది. రైతులు మొక్కజొన్న బదులు సోయా చిక్కుడు ఆముదం వంటి పంటలను వేసుకోవాలని సూచించారు .జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడకుండా పసు పోషణ కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని రైతులకు తెలిపారు. విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమాదేవి గ్రామ పెద్దలు జంగిటి రాజు, వెంకటపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హోంగార్డు నాముండ్ల సుందరయ్యకు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు?

**కరీంనగర్ :** హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాముండ్ల సుందరయ్య పదవీ విరమణ సందర్భంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై,సుందరయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.?ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.నైట్ డ్యూటీ కోర్టు వాచ్ విధులు నిర్వహించిన సుందరయ్య , 16-3-1996 న విధుల్లో చేరి తన 30 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సుందరయ్య శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.?అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో సుందరయ్యకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

## బిజినెస్

### పెట్రోల్, డీజిల్ ధరలు మరో రూ.20 పెరగనున్నాయా..?



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పటికే నాలుగుసార్లు పెరిగాయి. ఒక లీటరుపై దాదాపు రూ.7.38 వరకు భారం పడింది. ఈ పెంపు ఇంతటితో ఆగదని సమాచారం. చమురు సంస్థల నష్టాల నేపథ్యంలో ధరలు మరింత పెంచక తప్పదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఇండియన్ ఆయిల్ భారత్ పెట్రోలియం హిందుస్థాన్ పెట్రోలియం లాంటి ప్రభుత్వ రంగ సంస్థల నష్టాలు తాజా పెంపుతో పూర్తిగా భర్తీ కాలేదు. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు, మన రిటైల్ ధరలకు ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయాలంటే లీటరుపై మరో రూ.20 నుంచి రూ.33 వరకు పెంచాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఒక్కసారిగా అంత భారం మోపడం సాధ్యం కాకపోయినా.. విడతల వారీగా ధరల బాదుడు తప్పదని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు పాల్పడటంతో ఫిబ్రవరి 28 నుంచి అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. కానీ మనదేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా వరుసగా 74 రోజులపాటు ఇంధన ధరలను పెంచకుండా నిలిపివేశారు. భారత్ తన అవసరాల కోసం 88 శాతం ముడిచమురును దిగుమతి చేసుకుంటుంది. కానీ ధరలను స్థిరంగా ఉంచడంవల్ల మూడు ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలపై ఏకంగా రూ.1.2 లక్షల కోట్లకుపైగా భారం పడింది. ఇప్పుడు ఆ మూడు ఆయిల్ కంపెనీల నష్టాలను పూడ్చేందుకు ధరల పెంపుపై దృష్టిసారించారు. ఇప్పటికే గత పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్ ధరలను పెంచారు. అయితే ఇరాన్, అమెరికా మధ్య చర్చలు సఫలమైతే మన చమురు సంస్థలకు ఊరట కలుగుతుంది. అయినా రవాణా ఖర్చులు, పాత నష్టాలవల్ల ధరల భారం వెంటనే తగ్గే అవకాశం లేదు. ఇటు ప్రజలపై ద్రవ్యోల్బణ భారం పడకుండా అటు చమురు సంస్థలు నష్టపోకుండా చూడటం ఇప్పుడు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

### హైదరాబాద్ ఫార్మా కంపెనీ లాభం హైజంప్




ఫార్మాస్యూటికల్స్ రంగ కంపెనీ సాయి పేరెంటరల్స్ గత ఆర్థిక సంవత్సరం(2025--26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు ప్రకటించింది. క్యూ4 (జనవరి--మార్చి)లో నికర లాభం భారీగా జంప్‌చేసి రూ. 13 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2024--25) ఇదే కాలంలో కేవలం రూ. 1.6 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 74 కోట్ల నుంచి రూ. 201 కోట్లకు ఎగసింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 6 కోట్ల నుంచి రూ. 29 కోట్లకు మెరుగుపడింది. పూర్తి ఏడాదికి నికర లాభం 45 శాతం వృద్ధితో రూ. 14 కోట్లను అధిగమించింది. 2024--25లో రూ. 10 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 159 కోట్ల నుంచి రూ. 381 కోట్లకు జంప్ చేసింది. కన్సాలిడేటెడ్ ఫలితాలివి.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

## యుద్ధ మేఘాలు తొలగుతాయన్న అంచనాలే కారణమా..?



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు తొలగిపోతాయనే అంచనాల మధ్య సూచీలు లాభాల్లో కదలాడాయి. దాంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1100 పాయింట్ల వరకు పెరిగింది. సెన్సెక్స్ నేటి ట్రేడింగ్‌లో 76,135 వద్ద మొదలైంది. చివరకు 1,073 పాయింట్ల లాభంతో 76,488 వద్ద ముగిసింది. నిఫ్టీ 312 పాయింట్లు ఎగబాకి, 24 వేల పైన స్థిరపడింది. నిఫ్టీ సూచీలో ఐషర్ మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫైనాన్స్, టీఎంపీవీ, లార్సెన్ షేర్లు రాణించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, ఓఎన్‌జీసీ, హిందాల్కో, నెస్లే, బజాజ్ ఆటో స్టాక్స్ నష్టపోయాయి. యుద్ధం ముగించే విషయమై అమెరికా -- ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఓ కొలిక్కి వస్తున్నాయనే వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు కాస్త దిగొచ్చాయి. ఒక బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 5.58 శాతం తగ్గి, 97.76 డాలర్లకు వచ్చింది. చమురు ధరలు తగ్గడంతో బ్యాంక్ షేర్లు పెరిగాయి. ఆయిల్ ధరల తగ్గుదల కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని, వడ్డీ రేట్లలో స్థిరత్వం వస్తుందని మదుపర్లు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు కూడా నేటి లాభాలకు ఓ కారణంగా చెప్పవచ్చు. అమెరికా-భారత్ మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఖరారవుతుందని ఆశిస్తున్నామని యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించడం కూడా మార్కెట్లకు జోష్‌ను ఇచ్చింది. ఈ క్రమంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా 35 పైసల మేర కోలుకుంది. ప్రస్తుతం రూపీ వాల్యూ 95.25 వద్ద స్థిరపడింది.

# ఉద్యోగాలపై ఏఐ ప్రభావం..

## యువతకు పిచాయ్ సందేశం!




కృత్రిమ మేధస్సు గురించి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువతలో.. విద్యార్థుల్లో ఏఐ తమ ఉద్యోగాలపై ప్రభావం చూపుతుందేమో అనే భయం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇటీవల 'హార్డ్ ఫోర్క్' అనే పాడ్‌కాస్ట్‌లో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. యువతపై తనకు ఎంతో నమ్మకం ఉందని తెలిపారు. ఏఐ వల్ల మార్పులు వచ్చినా, కొత్త తరం ఆ సవాళ్లను స్వీకరించి మంచి భవిష్యత్తును నిర్మిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే పట్టభద్రుల సభలో పిచాయ్ ప్రసంగించబోతున్నారు. ఈ సందర్భంగా.. పాడ్‌కాస్ట్ హోస్ట్ ఏఐ గురించి మాట్లాడితే.. విద్యార్థులు విమర్శిస్తే, ఏమని జవాబిస్తారు? అని సరదాగా ప్రశ్నించారు. 'ప్రతి తరం సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగింది. ఈ తరం కూడా అలాగే సవాళ్లను అధిగమించి మంచి ప్రపంచాన్ని నిర్మిస్తుంది' అని పిచాయ్ సమాధానం ఇచ్చారు. యువత, విద్యార్థులు ఏఐ ప్రభావాన్ని మాత్రమే అనుభవించరు. భవిష్యత్తులో ఏఐ అభివృద్ధిని ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా కూడా మారతారు. వీళ్ళే ఏఐ పురోగతికి కారణమవుతారు, దాని ప్రభావాలను కూడా ఎదుర్కొంటారని పిచాయ్ వెల్లడించారు. యువత కొత్త అవకాశాలను సృష్టించే శక్తి కలిగిన వారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల చాలా కంపెనీలు.. ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం ఏఐ అని చెబుతున్నారు. దీనివల్ల ఉద్యోగాల భద్రతపై మరింత ఆందోళన పెరిగింది. ముఖ్యంగా కొత్తగా చదువు పూర్తి చేసిన యువతలో నిరుద్యోగం కూడా పెరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు గురించి భయపడటం సహజమని పిచాయ్ అంగీకరించారు. టెక్నాలజీలో వచ్చే మార్పులు ఎప్పుడూ సమాజంలో భయాన్ని కలిగిస్తాయి. గతంలో వచ్చిన సాధారణ సాంకేతిక మార్పులకు కూడా ప్రజలు భయపడ్డారు. కానీ.. తరువాత అవే అభివృద్ధికి దోహదపడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఏఐను కూడా సరైన విధంగా ఉపయోగిస్తే మానవ సమాజానికి ఉపయోగకరంగా మారుతుందని చెప్పారు. ఏఐ వల్ల జరిగే నష్టాలను మాత్రమే కాకుండా.. ప్రయోజనాలను కూడా ప్రజలకు స్పష్టంగా చూపించాల్సిన బాధ్యత టెక్నాలజీ రంగంపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. పరిశ్రమలు, కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి బాధ్యతాయుతంగా ఏఐని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని పెంచేందుకు ఇంకా చాలా పని చేయాల్సి ఉందని ఆయన అంగీకరించారు.

# ప్లే ఆఫ్స్‌లో నువ్వానేనా..

## రెండోసారి విజేత ఎవరయ్యేను..?



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ లీగ్ దశలో అదరగొట్టిన నాలుగు జట్లు ప్లే ఆఫ్స్ పోరుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఓసారి టైటిల్‌ను కొల్లగొట్టిన నాలుగు జట్లు రెండోసారి విజేతగా నిలిచేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్.. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా రాణించిన ఈ నాలుగు జట్లు కీలకమైన నాకౌట్ దశలో గెలుపే లక్ష్యంగా ఆడనున్నాయి. మంగళవారం నుంచి నాకౌట్ సమరం మొదలవ్వనుండగా.. ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ బలాబలాలు ఏంటో చూద్దాం.

ఐపీఎల్ -19వ సీజన్ తుది అంకానికి చేరుకుంది. ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లతో రంజుగా సాగిన లీగ్ దశ ముగియడంతో ప్లే ఆఫ్స్ సందడికి తెరలేవనుంది. గెలిస్తే ముందుకు.. ఓడితే ఇంటికి సూత్రం వర్తించనుండగా టైటిల్‌పై కన్నేసిన నాలుగు జట్లు గెలుపు వ్యూహాల్లో మునిగిపోయాయి. ఒకరిద్దరిపై కాకుండా సమిష్టిగా రాణిస్తేనే రెండోసారి ఛాంపియన్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఏ పొరపాటుకు తావివ్వొద్దని ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ భావిస్తున్నాయి.

### బ్యాటుతో కోహ్లీ.. బంతితో భువి

తొలి టైటిల్ కోసం 18 ఏళ్లు నిరీక్షించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో ట్రోఫీని పట్టేయాలని ఉవ్విళ్లూరుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా 19వ సీజన్‌లో అడుగు పెట్టిన ఆర్సీబీ.. టాపార్డర్ విధ్వంసం, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ విజృంభణతో 9 విజయాలతో టాప్‌లో నిలిచింది. ప్రతిసీజన్‌లో కుర్రాడిలా చెలరేగే విరాట్ కోహ్లీ(557 పరుగులు) ఈసారి పరుగుల వరద పారించగా.. మూడో స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో బెంగళూరును నిలబెడుతున్నారు. ఓపెనర్‌గా వెంకటేశ్ అయ్యర్ రాణించగా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73, ముంబై ఇండియన్స్‌పై), టిమ్ డేవిడ్(70, చెన్నై సూపర్ కింగ్స్‌పై )లు ఒకట్రెండు మ్యాచుల్లో మెరిశారు. బౌలింగ్‌లో భువనేశ్వర్ పవర్ ప్లేలో నిప్పులు చెరుగుతున్నాడు. 24 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువి.. క్వాలిఫయర్ 1లో కీలకం కానున్నాడు. హేజిల్‌వుడ్ సైతం ప్రత్యర్థులను వణికిస్తుండగా.. రసిక్ దార్ సలాం సైతం వికెట్ల వేటతో యశ్ దయాల్ లేని లోటును భర్తీ చేయడం బెంగళూరుకు కలిసొచ్చింది.

### గుజరాత్ బలం వీళ్లే

అరంగేట్రం సీజన్ 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఐపీఎల్ ట్రోఫీని ఒడిసిపట్టిన గుజరాత్ టైటాన్స్(+బయిుతీఫ్ ుఖ్యుఅం) రెండో కప్‌ను తన్నుకుపోవాలనే కసితో ఉంది. ఈసారి కెప్టెన్ శుభ్‌మన్ గిల్(616 పరుగులు) జట్టును ముందుండి నడిపిస్తుండగా.. తమిళ తంబీ సాయి సుదర్శన్(638 పరుగులు) బ్యాటింగ్ యూనిట్‌కు వెన్నెముకలా నిలుస్తున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో ఇద్దరూ ఒకట్రెండు స్థానాల్లో ఉన్నారంటే ఏ స్థాయిలో చెలరేగుతున్నారో అర్థమవుతుంది.

అయితే.. మిడిలార్డర్‌లో బట్లర్ .. సుందర్ మాత్రమే రాణిస్తుండడం గుజరాత్‌ను కొంత కలవరపరుస్తోంది. నిరుడు డ్రగ్స్ తీసుకొని పునరావాస కేంద్రంలో గడిపిన పేసర్ కగిసో రబడ(24 వికెట్లు) ఈసారి బెంబేలెత్తిస్తున్నాడు. సిరాజ్ జతగా కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను భయపెడుతున్నాడు. టెస్టు బౌలర్లైన ఈ ఇద్దరూ లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టిస్తూ గుజరాత్ గెలుపు గుర్రాలుగా అవతరించారు. ఆల్‌రౌండర్‌గా జేసన్ హోల్డర్ నూరుపాళ్లు న్యాయం చేస్తుండగా, మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్ (19 వికెట్లు) మళ్లీ లయ అందుకోవడం గుజరాత్‌కు కొండంత బలం చేకూరింది.

### సన్‌రైజర్స్ కొత్తగా

గత మూడు సీజన్లలో టాపార్డర్‌నే నమ్ముకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్(ూబఅతీఱంవతీం ుఎఎుఖతీఖుఎ) ఈసారి బౌలర్ల ప్రదర్శనతో విజయాలు సాధిస్తోంది. సొంతగడ్డపై వరసగా ఐదు.. మొత్తంగా 9 విజయాలతో అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీకి ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు విఫలమైనా కోలుకుంటోంది. అందుకు కారణం ఇషాన్ కిషన్(569 పరుగులు), హెన్రిచ్ క్లాసెన్. ఈ ఇద్దరూ మిడిల్ ఓవర్లలో తుఫాన్ ఇన్నింగ్స్‌తో స్కోర్ బోర్డును ఉరికిస్తున్నారు. ఇదివరకులా 300లకు పైగా స్ట్రయిక్ రేటుతో కాకుండా సమయోచితంగా ఆడుతున్న క్లాసెన్ 606 పరుగులతో ఆరెంజ్ క్యాప్ రేసులో నిలిచాడు. ఆఖర్లో సలీల్ అరోరా, నితీశ్ రెడ్డి, స్మరణ్, అనికేత్‌లు దంచికొట్టగల సమర్థులే. బౌలింగ్ దళంలోని కుర్రాళ్లు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్‌లు అద్భుతంగా రాణిస్తున్నారు. కెప్టెన్ కమిన్స్, ఇషాన్ మలింగలు ఓ చేయి వేస్తుండగా.. స్పిన్నర్ శివాంగ్ పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను నియంత్రిస్తూ విజయాల్లో కీలకం అవుతున్నారు. 2016లో డేవిడ్ వార్నర్ సారథ్యంలో ట్రోఫీని ముద్దాడిన సన్‌రైజర్స్.. కమిన్స్ సారథ్యంలో 2024లో ఫైనల్ చేరినా రన్నరప్‌గా సరిపెట్టుకుంది.

### వైభవ్.. ఆర్చర్

తొలి సీజన్ ఛాంపియన్ రాజస్థాన్ రాయల్స్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయంతో ప్లే ఆఫ్స్ బెర్తు పట్టేసింది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ (583 పరుగులు, 37 బంతుల్లో శతకం) సుడిగాలి ఇన్నింగ్స్‌లతో ప్రత్యర్థులను భయపెట్టింది రాజస్థాన్. ప్రపంచస్థాయి బౌలర్లు బుమ్రా, కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్‌లను సైతం అలవోకగా ఎదుర్కొన్నఈ చిచ్చరపిడుగు ఏకంగా 53 సిక్సర్లు బాదడం విశేషం. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ దూకుడు.. ధ్రువ్ జురెల్, ఫెరీరా మెరుపులు తోడవ్వగా జైపూర్ ఫ్రాంచైజీ నాకౌట్ బరిలో నిలిచింది. చావోరేవో పోరులో జోఫ్రా ఆర్చర్ తానొక ఆల్‌రౌండర్ అనిపించుకున్నాడు.

## స్పోర్ట్స్

### టీ20లో 200 కొడుతా వైభవ్ సూర్యవంశీ




**ముంబై:** వైభవ్ సూర్యవంశీభారీ స్టేట్మెంట్ ఇచ్చేశాడు. టీ20ల్లో వ్యక్తిగతంగా 200 పరుగులు సాధించాలనుకుంటున్నట్లు చెప్పాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని చెప్పాడు. ఐపీఎల్ 2026లో సెన్సేన్ క్రియేట్ చేస్తున్న వైభవ్.. అసాధారణ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో దాదాపు ప్రతి బౌలర్‌ను వైభవ్ చితకబాదాడు. ఇక టీ20 క్రికెట్ ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ కొట్టిన తొలి బ్యాటర్ కావాలనుకుంటున్నట్లు చెప్పాడు. టీ20 క్రికెట్‌లో ఇప్పటి వరకు విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ అత్యధికంగా 175 రన్స్ చేశాడు. ఆర్సీబీ జట్టు తరపున అతను ఆ స్కోర్ చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో పూణె జట్టుపై ఆ వ్యక్తిగత హయ్యెస్ట్ స్కోర్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును సూర్యవంశీ బద్దలు చేయాలనుకుంటున్నాడు. చరిత్రాత్మక ఇన్నింగ్స్‌ను టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపాడు. యూట్యూబ్ షో ద స్విచ్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. టీ20 క్రికెట్ మ్యాచ్‌లో 200 రన్స్ స్కోర్ చేయాలని ఉందని సూర్యవంశీ తెలిపాడు. గేల్ ఖాతాలో 175 రన్స్ ఉన్నాయని, ఆ మైలురాయిని దాటాలని ఉందా అని అడ్డగా, అవును ఆ రికార్డును బ్రేక్ చేయాలని ఉందన్నాడు. టీ20 మ్యాచ్‌లో 200 రన్స్ స్కోరు చేయనున్నట్లు తెలిపాడు.ఏదైనా మ్యాచ్‌లో 20 ఓవర్లు ఆడగలిగితే, అప్పుడు కచ్చితంగా ఆ రికార్డును బద్దలు కొడుతానన్నాడు.






## ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర..

**ధనుష్ 'కర' నుంచి సత్య 'జెట్లీ' వరకు భారీ లైనప్!**

సినిమా ప్రేమికులకు ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్లు, క్రైమ్ థ్రిల్లర్లు, హారర్ కథలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు ఇలా విభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మే 25 నుంచి మే 31 వరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లు మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ధనుష్ 'కర'పై భారీ ఆసక్తి

ఈ వారం ప్రేక్షకుల దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్న చిత్రం కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించిన 'కర'. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో మమితా బైజు కథానాయికగా నటించారు. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ అందుకున్నప్పటికీ ధనుష్ నటనకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం మే 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

'లీడర్'తో వస్తున్న శరవణన్

ప్రముఖ వ్యాపారవేత్త, నటుడు లెజెండ్ శరవణన్ నటించిన 'లీడర్' కూడా ఈ వారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్, ఆండ్రియా, శ్యామ్, లాల్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం మే 29 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.

ఓటీటీలోకి వచ్చిన సత్య 'జెట్లీ'

కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి ప్రధాన చిత్రం 'జెట్లీ' ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెన్నెల కిశోర్, అజయ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన ఈ సినిమా ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో కొత్త ప్రేక్షకులను ఆకర్షించేందుకు సిద్ధమైంది.

## స్టార్ హీరోతో ఆగిపోయిన మూవీ.. దెబ్బకు 9 సినిమాల నుంచి అవుట్..



సినీ రంగుల గ్లామర్ ప్రపంచంలో నటిగా ఓ గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభమేమి కాదు. ఎన్నో సవాళ్లు.. మరెన్నో అడ్డంకులు దాటుకుని వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అలాగే కెరీర్ మొదట్లోనే ఐరెన్ లెగ్ అనే ట్యాగ్ వచ్చిన హీరోయిన్స్ ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం తన తలరాతను మార్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె స్టార్ హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే తనదైన ముద్ర వేసింది. కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకుంది. అయితే కెరీర్ మొదట్లో ఒక స్టార్ హీరోతో సినిమా ఛాన్స్ వచ్చింది. కానీ అనుహ్యంగా ఆ మూవీ మధ్యలోనే ఆగిపోయింది. కట్ చేస్తే.. రాత్రికి రాత్రే ఆమెను 9 సినిమలా నుంచి తీసేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ విద్యా బాలన్. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. తన తొలి సినిమా రోజుల్లో తనను అపశకునం అని.. ఐరెన్ లెగ్ అని పిలిచారని.. అప్పట్లో ప్రతి రాత్రి తాను ఏడుస్తూ నిద్రపోయేదాన్ని అని చెప్పుకొచ్చారు. మలయాళీ స్టార్ హీరో మోహన్ లాల్ సరసన చక్రం అనే సినిమాలో తనకు ఛాన్స్ వచ్చిందని తెలిపింది. ఆ సినిమా కోసం దక్షిణాదిలో ఒక యాడ్ షూట్ జరుగుతున్నప్పుడు, తాను అక్కడికి వెళ్ళగా ఆ సినిమా కోసం ఆడిషన్ ఇవ్వమని తనను అడిగారని అన్నారు. హీరో మోహన్ లాల్ కావడంతో తాను వెంటనే ఒప్పుకున్నానని.. ఆడిషన్ అయిన వెంటనే దర్శకుడు తనను కలవాలనుకోవడంతో, తాను తన సోదరి, తల్లితో కలిసి అక్కడికి వెళ్ళానని విద్యా తెలిపింది. "నేను సినిమా మొదలుపెట్టాను, షూటింగ్ బాగా జరిగింది. 15 రోజుల తర్వాత వాళ్ళు నన్ను బొంబాయికి తిరిగి పంపించేశారు. మేము ఒక సీన్ చేశాము, వాళ్ళు షెడ్యూల్ పూర్తయిందని, మేము మొత్తం సినిమాను ఒకేసారి చిత్రీకరించాల్సి ఉందని చెప్పారు. మోహన్‌లాల్ సార్‌కు కొన్ని డేట్స్ సమస్యలు ఉన్నాయని, అందుకే మేము విరామం తీసుకుని వచ్చే నెలలో తిరిగి వస్తామని చెప్పారు. దర్శకుడికి, మోహన్‌లాల్‌కు సమస్యలు ఉండటంతో మేము చాలా రోజులు షూటింగ్ చేయలేదు. అందుకే ఇలాగే జరగాలేమో అని నేను అనుకున్నాను. అలా నేను సంతోషంగా బొంబాయికి తిరిగి వచ్చాను." "నేను ఒక స్టార్‌ని అని మనసులో అనుకుంటూ ఉండేదాన్ని. కానీ మోహన్‌లాల్ నటించిన 'చక్రం' సినిమా ఆగిపోతుందని నాకు అస్సలు తెలియదు. అది ఆగిపోయిన తర్వాత, నాకు ఆఫర్ చేసిన ఆ 8, 9 సినిమాలన్నీ నేను కోల్పోయాను. ఆ నటుడు, దర్శకుడు కలిసి 8 హిట్లు ఇచ్చారని, ఇప్పుడు వాళ్ళు తమ 9వ సినిమా చేస్తున్నారని అనుకున్నారు. అందుకే, బహుశా ఇది ఈ అమ్మాయి శక్తి వల్లేమో, ఈమెకు ఏదో అపశకునం తగిలిందేమో అన్నారు. అది ఒక పిచ్చి సమయం. చాలా నిరాశ కలిగించిన కాలం. ఈమెకు కనీసం ఒక్క సినిమా అయినా కలిసి రావాలని మా తల్లిదండ్రులు ప్రార్థించడం మొదలుపెట్టారు. నేను ఎదుర్కొంటున్న తిరస్కరణను, నిరాశను వాళ్ళు చూడగలిగారు. ఏడుస్తూ పడుకునేదాన్ని, కానీ ఆశ మాత్రం కోల్పోలేదు." అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.

## నమ్రతా శిరోద్కర్, సితారతో ప్రియాంకా చోప్రా.. ఇంతకీ ఎక్కడ కలిశారో తెలుసా..?



లబాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న వారణాసి సినిమాలో నటిస్తుందని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది. కాగా ప్రియాంకా చోప్రా నమ్రతా శిరోద్కర్, సితారతో కలిసి సందడి చేసింది. ఇంతకీ ఈ ముగ్గురూ కలిసింది ఎక్కడో తెలుసా..? సిటీలో ఉన్న వన్ ఆఫ్ ది హైఎండ్ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌లో. ఈ సందర్భంగా నమ్రతా, సితార, ప్రియాంకా చోప్రా కెమెరాకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ప్రియాంకా చోప్రా ఆ తర్వాత ఏఎంబీ సినిమాస్ మేనేజ్ మెంట్, స్టాఫ్‌తో కూడా ఫొటోలు దిగింది. ఏఎంబీ సినిమాస్‌లో సందడి చేసిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వారణాసి చిత్రంలో మందాకిని పాత్రలో కనిపించబోతుంది ప్రియాంకా చోప్రా. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నవారణాసిలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. వారణాసి మూవీ ఫస్ట్ పార్ట్ 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 'రాసి పెట్టుకోండి'..

## పెద్దిపై రామ్ చరణ్ గూస్‌బంప్స్ స్పీచ్..!

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ.. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇ?ప్పటికే రిలీజైన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌ను కూడా విడుదల చేశారు. ఈ మూవ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో పెద్ది హీరో రామ్ చరణ్ ప్రమోషన్లతో ఫుల్ బిజీ అయిపోయారు. తాజాగా బెంగళూరులో జరిగిన ఈవెంట్‌కు చెర్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మూవీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డానని రామ్ చరణ్ అన్నారు. ఈ మూవీ కోసం దాదాపు రెండున్నరేళ్ల పాటు ప్రాణం పెట్టి చేశానని చెర్రీ పంచుకున్నారు. అందరం కూడా కలిసికట్టుగా ఈ మూవీ కోసం శ్రమించామని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. ఈ సినిమా నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్ అవుతుందని రామ్ చరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది.



## థియేటర్లలో నిరాశపరిచిన 'జెట్ లీ'..

**ఇప్పుడు ఓటీటీలో అదృష్టం పరీక్షించుకోనున్న సత్య సినిమా**

ఈ ఏడాది టాలీవుడ్‌లో వేసవి సీజన్ ఆశించిన స్థాయిలో సందడి చేయలేకపోయింది. పెద్ద సినిమాలతో పాటు కొన్ని చిన్న చిత్రాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ, వాటిలో చాలా వరకు బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపించడంలో విఫలమయ్యాయి. మంచి అంచనాల మధ్య విడుదలైన కొన్ని చిత్రాలు కూడా ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేక నిరాశపరిచాయి. అలాంటి సినిమాల్లో ప్రముఖ కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి చిత్రం 'జెట్ లీ' కూడా ఒకటి.తెలుగు సినీ పరిశ్రమలో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య, హీరోగా ఎంట్రీ ఇస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచి మంచి ఆసక్తి నెలకొంది. అంతేకాకుండా సత్యకు కెరీర్‌లో కీలక బ్రేక్ ఇచ్చిన దర్శకుడు రితేష్ రానా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో అంచనాలు మరింత పెరిగాయి. కానీ విడుదల తర్వాత సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కథ, కథనం విషయంలో కొత్తదనం ఉంటుందని భావించిన ప్రేక్షకులకు సినిమా పూర్తి స్థాయిలో కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన వసూళ్లను రాబట్టలేకపోయింది. హీరోగా సత్య నటనకు ప్రశంసలు వచ్చినప్పటికీ, సినిమా మొత్తం పరంగా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం తన అదృష్టాన్ని ఓటీటీ వేదికపై పరీక్షించుకోడానికి సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. మొదట ఈ సినిమాను ఒకే భాషలో విడుదల చేస్తారని వార్తలు వచ్చినా, తాజాగా తెలుగు ప్రేక్షకులతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. థియేటర్లలో అంతగా ప్రభావం చూపించలేకపోయిన అనేక సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన ఉదాహరణలు గతంలో ఉన్నాయి. దీంతో ఇప్పుడు 'జెట్ లీ'కి కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కొత్త జీవితం దొరుకుతుందా? ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంగీతాన్ని కాలభైరవ అందించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఇప్పుడు థియేటర్లలో మిస్సైన ప్రేక్షకులు ఓటీటీ ద్వారా ఈ సినిమాను ఎంతవరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareknadaily@gmail.com